క్లుప్తంగా

పాల దిగుబడిని పెంచడమే లక్ష్యం



మనుబోలు: రైతులకు తక్కువ ధరకే పశువుల దాణాను సరఫరా చేయడం ద్వారా పాల దిగుబడిని పెంచడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అమూల్ ప్రతినిధి కామరాజ్ ఆర్ చౌదరి తెలిపారు. ఆయన మంగళవారం తమ కంపెనీ ప్రతినిధులతో కలిసి మండలంలోని వెంకన్నపాళెం పరిధిలో రైతులు సాగు చేస్తున్న జొన్న గడ్డిని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ గడ్డిని పశువులకు మేతగా వేయడం వల్ల పాల దిగుబడి పెరుగుతుందన్నారు. గుజరాత్‌కు చెందిన కంపెనీ విత్తనాలను రైతులకు ఉచితంగా పంపిణీ చేస్తోందన్నారు. గడ్డిని అమూల్ కంపెనీ కొనుగోలు చేసి పాడి రైతులకు తక్కువ ధరకే ఇస్తోందన్నారు. వెంకన్నపాళెంలో సుమారు 120 ఎకరాల్లో గడ్డిని సాగు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అమూల్ డైరెక్టర్ భరత్ పటేల్, శ్రీకాంత్ పటేల్, గ్రీన్ ఇంక్ కంపెనీ ఎండీ శివ అభిరామిరెడ్డి, జీఎం శ్రీకాంత్‌రెడ్డి, ఏఓ చెంచురెడ్డి, అడపాల శివకుమార్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

వేగంగా భూముల రీ సర్వే



కొడవలూరు: భూముల రీ సర్వే వేగవంతం చేసి వంద శాతం పూర్తి చేయాలని కావలి ఆర్డీఓ శీనానాయక్ ఆదేశించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయానికి మంగళవారం ఆయన విచ్చేసి రికార్డులను పరిశీలించారు. మండలంలో ఇంకా నాలుగు రెవెన్యూ గ్రామాల్లో రీ సర్వే చేయాల్సి ఉందని, దీనిపై దృష్టి పెట్టాలన్నారు. సర్వేలో తప్పులు తడకలు దొర్లితే సంబంధిత అధికారులపై కఠినంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం యల్లాయపాళెం 1, 2 సచివాలయాలకు వెళ్లి సిబ్బందితో మాట్లాడారు. ప్రభుత్వ సేవలను పక్కాగా అందించాలని ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఈ.రమాదేవి, డీటీ గున్నం మల్లికార్జున, సర్వేయర్ మహబూబ్‌బాషా, వీఆర్వోలు పాల్గొన్నారు.

తల్లిపాలే బిడ్డకు శ్రీరామరక్ష



కొడవలూరు: బిడ్డకు తల్లిపాలే శ్రీరామరక్ష అని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వి.పద్మావతి అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా మండలంలోని తాటాకులదిన్నెలో బాలింతలు, గర్భిణులు, తల్లులకు మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిడ్డకు ముర్రుపాలు తాగించడం ద్వారా వ్యాధి నిరోధకశక్తి పెరుగుతుందన్నారు. బిడ్డలు ఆరోగ్యకరంగా పెరగాలంటే తల్లిపాలు విధిగా ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ మారంరెడ్డి రంగారెడ్డి, పంచాయతీ కార్యదర్శి దామోదర్, మహిళా పోలీస్ బాదుల్లాబి, అంగన్‌వాడీ కార్యకర్త అరుణ పాల్గొన్నారు.

- రేగడిచెలికలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ టి.నాగభూషణమ్మ ఆధ్వర్యంలో గర్భిణులు, బాలింతలు, తల్లులకు మంగళవారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీధర్, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు



మనుబోలు: మండలంలోని బద్దెవోలు రోడ్డ పక్కన కండలేరు ఒడ్డున వెలసిన సంగమేశ్వరాలయంలో అధిక శ్రావణమాస పౌర్ణమి సందర్భంగా మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు ఫణీంద్రశర్మ స్వామికి పంచామృతాభిషేకం నిర్వహించి ప్రత్యేకాలంకరణ చేశారు. అనంతరం ఆలయం వద్ద అన్నదానం చేశారు.

ఆంజనేయస్వామికి..

పొదలకూరు: పట్టణంలోని మారుతీ నగర్ శ్రీవీర అభయాంజనేయ స్వామికి మంగళవారం విశేష పూజలు నిర్వహించారు. ఉభయకర్తలుగా రజక సేవా సంఘం వ్యవహరించింది. ఉదయం ఆకుపూజ, అభిషేకాలు చేశారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేశారు.

కార్మికుల సేవలకు సలామ్..

- దర్గా ప్రాంగణంలో అడుగడుగునా పరిశుభ్రత
- అహర్నిశలూ శ్రమించిన నగరపాలక సంస్థ కార్మికులు
- మూడు షిఫ్టుల్లో 4908 మంది పారిశుధ్య సిబ్బంది



పారిశుధ్య పనులు చేస్తున్న కార్మికులు

సాక్షి ప్రతినిధి, నెల్లూరు: నగరంలోని బారాషహీద్ దర్గాలో నిర్వహిస్తున్న రొట్టెల పండగలో నగర పాలక సంస్థ పారిశుధ్య కార్మికుల కష్టానికి ప్రతి ఒక్కరూ సలామ్ కొట్టాల్సిందే. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ సారి పరిశుభ్రతకు పెద్దపీట వేశారు. స్వచ్ఛభారత్ స్ఫూర్తితో పారిశుధ్య కార్మికులు అహర్నిశలూ శ్రమించి లక్షలాది మంది భక్తులకు ఏ చిన్నపాటి ఇబ్బంది లేకుండా స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించడంలో భాగస్వాములయ్యారు.

విధి నిర్వహణలో 4908 మంది కార్మికులు

పారిశుధ్య విభాగానికి ఇన్‌చార్జిగా మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ వెంకటరమణ ఆధ్వర్యంలో దర్గా ప్రాంగణాన్ని ఏడు జోన్లుగా విభజించారు. 4908 మంది పారిశుధ్య కార్మికులు మూడు షిఫ్టుల్లో పనిచేశారు. ఫలితంగా దర్గాలో ఏ రోడ్డు చూసినా పరిశుభ్రంగా కనిపించాయి. అదే విధంగా వందలాది మంది పార్కింగ్ స్థలాల్లో విధులు నిర్వర్తించారు. చెత్తను ఎప్పటికప్పుడు తొలగించేందుకు గానూ దర్గా ఆవరణలో 18 వాహనాలు పనిచేశాయి. మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచేందుకు గానూ వ్యర్థాలను సెప్టిక్ ట్యాంక్ వాహనాల ద్వారా తరలించారు. స్నానపు గదులు, సామూహిక మరుగుదొడ్లు, ఘాట్, తదితర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేలా కార్మికులు చురుగ్గా పనిచేశారు.

అధికారుల ప్రత్యేక పర్యవేక్షణ

దర్గా పరిసరాలను కలెక్టర్ హరినారాయణన్, కమిషనర్ వికాస్ మర్మత్, జేసీ కూర్మనాథ్ నిరంతరం పరిశీలిస్తూ అధికారులకు దిశానిర్దేశనం చేశారు. భక్తులకు మెరుగైన సేవలను అందించేందుకు పబ్లిక్ హెల్త్ ఎస్‌ఈ సంపత్, జిల్లా మైనార్టీ సంక్షేమాధికారి నిర్మలాదేవి, జిల్లా పంచాయతీ అధికారి సుస్మిత ఎంత కృషి చేశారు. టౌన్‌ప్లానింగ్ విభాగ ఆధ్వర్యంలో అన్ని రకాల సైన్ బోర్డులు, రూట్ మ్యాప్‌లను ఏర్పాటు చేయడంతో భక్తులు సులభంగా దర్గాలోకి చేరుకున్నారు. ఈ చర్యలపై భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు.

పక్కాగా ఏర్పాట్లు చేశాం



సూచనలు చేస్తున్న కమిషనర్

నెల్లూరు(బారకాసు): రొట్టెల పండగకు వచ్చిన భక్తులకు ఏర్పాట్లను పక్కాగా చేశామని కమిషనర్ వికాస్ మర్మత్ పేర్కొన్నారు. దర్గా ప్రాంగణంలో ఏర్పాట్లను మంగళవారం పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. భక్తుల షెల్టర్ కేంద్రాల్లో అన్ని వసతులను యథావిధిగా కొనసాగిస్తామని తెలిపారు. పారిశుధ్య నిర్వహణకు అత్యంత ప్రాధాన్యమిచ్చామని పేర్కొన్నారు. మంచినీటి కేంద్రాల్లో నీటి పీపీఎమ్ నాణ్యతను ఎప్పటికప్పుడు తాను పరిశీలిస్తున్నానని తెలిపారు. దర్గా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన హోటళ్లు, దుకాణాల్లో నాణ్యమైన ఉత్పత్తులనే విక్రయించాలని ఆదేశించారు.

పారిశుధ్య పనుల పరిశీలన

నెల్లూరు (బారకాసు): బారాషహీద్ దర్గా ప్రాంగణంలో పారిశుధ్య పనులను జేసీ కూర్మనాథ్, కమిషనర్ వికాస్ మర్మత్ మంగళవారం రాత్రి పరిశీలించారు. అన్ని ప్రధాన ప్రాంతాల్లో బ్లీచింగ్‌ను చల్లుతూ.. దోమల నియంత్రణకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. స్వర్ణాల తీరంలో ప్లాస్టిక్ కవర్లు, వ్యర్థాలు ఉండకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని ఆదేశించారు. భక్తులకు ఏమైనా అసౌకర్యాలుంటే సంబంధిత జోన్‌లోని హెల్ప్ డెస్క్ దృష్టికి తీసుకురావాలని కోరారు.

ఏర్పాట్లు బాగున్నాయి

ఏటా రొట్టెల పండగకు వస్తాం. మా కోర్కెలు నెరవేరాయి. గతంలో బాత్‌రూమ్‌ల వసతి లేక చాలా ఇబ్బందులు పడ్డాం. స్నానాలు, మరుగుదొడ్లకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా ఈసారి ఏర్పాట్లు బాగా చేశారు.



\- ఆయేషాభాను, బెంగళూరు

పరిశుభ్రంగా..

దర్గాకు ఆరేళ్లుగా వస్తున్నాం. ఈసారి 20 మంది వరకు వచ్చాం. వసతులు చాలా బాగున్నాయి. ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ దర్గా ప్రాంగణాన్ని చక్కగా ఉంచారు. దర్శన ఏర్పాట్లు, వసతి సౌకర్యాలు బాగున్నాయి.



\- అమీనాబీ, విశాఖపట్నం

స్వాతంత్య్ర సమరయోధుల చిత్రపటాల ప్రదర్శన



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నేతలు

నెల్లూరు(వీఆర్సీసెంటర్): దేశ స్వాతంత్య్ర పోరాటంలో అసువులు బాసిన 350 మంది సమరయోధుల వర్ణచిత్ర ప్రదర్శనను ఈ నెల ఆరు నుంచి మూడు రోజుల పాటు నిర్వహించనున్నామని ఆవాజ్ జిల్లా కార్యదర్శి రషీద్ పేర్కొన్నారు. కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను నగరంలోని రామచంద్రారెడ్డి భవన్‌లో మంగళవారం ఆవిష్కరించిన అనంతరం విలేకరులతో ఆయన మాట్లాడారు. నగరంలోని జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో చిత్రపటాల ప్రదర్శనను చిత్రకారుడు నసీర్ అహ్మద్ సహకారంతో నిర్వహించనున్నామని వివరించారు. ఉదయం పది నుంచి సాయంత్రం ఏడు గంటల వరకు నిర్వహించనున్న ప్రదర్శనకు ఎలాంటి రుసుము ఉండదన్నారు. ఆవాజ్ జిల్లా కమిటీ సభ్యులు రియాజ్, చాన్‌బాషా, నజీర్‌బాషా, బాషా, ఫయాజ్, డీవైఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు నరసింహ, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు హర్ష, ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షుడు అజీజ్, లతీఫ్, తదితరులు పాల్గొన్నారు.

రుణాల మంజూరు వేగవంతం



మాట్లాడుతున్న వికాస్ మర్మత్

నెల్లూరు (బారకాసు): ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలకు అనుగుణంగా ఉన్న లబ్ధిదారులను గుర్తించి వారికి గృహ రుణాలను అందజేయాలని కమిషనర్ వికాస్ మర్మత్ కోరారు. కార్పొరేషన్ కార్యాలయంలోని తన చాంబర్‌లో బ్యాంక్ అధికారులతో మంగళవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో కమిషనర్ మాట్లాడారు. కార్పొరేషన్ పరిధిలోని ఏపీ టిడ్కో (జీ + 3) వెంకటేశ్వరపురం, అల్లీపురం, అక్కచెరువుపాడు, కల్లూరుపల్లిలో కేటాయించిన 365, 430 చదరపు అడుగుల గృహాలకు గానూ రుణాలను మంజూరు చేసేలా చూడాలని చెప్పారు. తక్కువ సిబిల్ స్కోర్, వయస్సెక్కువ, తదితర కారణాలతో దరఖాస్తులు తిరస్కరణకు గురైన వారి కుటుంబసభ్యులను జాయింట్ ఓనర్‌గా పొందుపర్చి లోన్ కాంపోనెంట్‌ను విడుదల చేయాలని కోరారు. మెప్మా పీడీ రవీంద్ర, డీసీఓ రామసుబ్బారావు, సిద్ధిక్, సందీప్, జరీనా, పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై అవగాహన అవసరం



నెల్లూరు(బృందావనం): కేంద్ర ప్రభుత్వ పథకాలపై పురమందిర ప్రాంగణంలోని వర్ధమాన సమాజ హాల్లో ఏర్పాటు చేసిన అవగాహన ఎగ్జిబిషన్‌ను జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్ ఉషాకిరణ్, ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్ర సంచాలకుడు మాడభూషి సంపత్‌కుమార్ మంగళవారం ప్రారంభించారు. ఇక్కడ ఏర్పాటు చేసిన చంద్రయాన్ – 3 సెల్ఫీ కౌంటర్ సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. స్వచ్ఛభారత్, బేటీ బచావో బేటీ పడావో, ముద్ర రుణాలు, ఉజ్వల యోజన, తదితర పథకాలను సమగ్రంగా వివరిస్తూ ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉషాకిరణ్ మాట్లాడారు. దేశం ఆర్థికంగా అభివృద్ధి పథంలో పయనిస్తోందని చెప్పారు. సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్స్ ఇటీవల నిర్వహించిన చిత్రకళ, వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో విజేతలకు బహుమతులను అందజేశారు. భారత ప్రభుత్వ క్షేత్ర ప్రచారాధికారి పరవస్తు నాగసాయిసూరి, జిల్లా సమాచార శాఖ అధికారి సురేష్, సామాజికవేత్త మాలకొండారెడ్డి, డాక్టర్ మల్లెల రామయ్య నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ సుజాతామిలీ, తదితరులు పాల్గొన్నారు.

వివాహిత అదృశ్యం

నెల్లూరు(క్రైమ్): వివాహిత అదృశ్యమైన ఘటనపై వేదాయపాళెం పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల సమాచారం మేరకు.. గాంధీ నగర్‌లో నివాసం ఉంటున్న లక్ష్మయ్య భార్య లావణ్య గత నెల 13న ఇంటి నుంచి వెళ్లిపోయారు. ఆమె కోసం భర్తతో పాటు కుటుంబసభ్యులు గాలించినా ప్రయోజనం లభించలేదు. ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని హెడ్‌కానిస్టేబుల్ హరిబాబు తెలిపారు.

వేడుకగా చండీ హోమం



నెల్లూరు(బృందావనం): అధిక శ్రావణ పూర్ణిమను పురస్కరించుకొని మూలాపేటలోని శంకరమఠంలో చండీ హోమాన్ని భక్తిశ్రద్ధలతో మంగళవారం నిర్వహించారు. వేద పండితుడు సోమేశ్వరశర్మ ఆధ్వర్యంలో హోమాన్ని జరిపారు. ఉభయకర్తలుగా చిమరామత్రి శ్రీనివాసరావు దంపతులు వ్యవహరించారు. మఠం నిర్వాహకులు కొత్రపాటి నందకిషోర్, ఉషా కుమారి దంపతులు పర్యవేక్షించారు.

భక్తిశ్రద్ధలతో సత్యనారాయణ వ్రతం



నెల్లూరు(బృందావనం): అధిక శ్రావణ మాస పౌర్ణమిని పురస్కరించుకొని సంతపేటలోని వ్యాసరాజ మఠం ప్రాంగణంలో సత్యనారాయణస్వామి వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో మంగళవారం నిర్వహించారు. తొలుత మందిరంలో కొలువైన రమా సత్యనారాయణ స్వామికి సుప్రభాత సేవ, గణపతి పూజ, ఆంజనేయస్వామికి శ్రీహరి వాయుస్తుతి, నవగ్రహ పూజలను శాస్త్రోక్తంగా జరిపారు. ఉభయకర్తలుగా మమత, అశోక్‌రెడ్డి దంపతులు వ్యవహరించారు. మఠం మేనేజర్ తడకపల్లి రవీంద్రబాబు, తదితరులు పాల్గొన్నారు.

జీజీహెచ్ ఇన్‌చార్జి సూపరింటెండెంట్‌గా నరేంద్ర

నెల్లూరు(బారకాసు): నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి (జీజీహెచ్) ఇన్‌చార్జి సూపరింటెండెంట్‌గా నరేంద్రను నియమిస్తూ ఉత్తర్వులను ప్రభుత్వం జారీ చేసింది. ఈ క్రమంలో బాధ్యతలను మంగళవారం ఆయన స్వీకరించారు. కాగా జీజీహెచ్ సూపరింటెండెంట్ సిద్ధానాయక్ వారం పాటు సెలవు పెట్టిన నేపథ్యంలో ఇన్‌చార్జిగా నరేంద్రను నియమించారు.

విద్యార్థులకు ప్లేట్లు, నోట్‌బుక్స్ పంపిణీ

బుచ్చిరెడ్డిపాళెం: నగర పంచాయతీ పరిధిలోని శాంతినగర్‌లో ఉన్న ఎంపీపీ పాఠశాలలో సహారా ఎడ్యుకేషనల్ సొసైటీ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు భోజనం ప్లేట్లు, నోట్‌బుక్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ దిలీప్‌కుమార్ మాట్లాడుతూ సహారా ఎడ్యుకేషనల్ సంస్థ ప్రతి సంవత్సరం పిల్లలకు విద్యా ఉపకరణాలు అందజేసి అండగా నిలవడం అభినందనీయమన్నారు.

పింఛన్ ఇచ్చి.. భరోసా కల్పించి

వైఎస్సార్ పింఛన్ కానుక లబ్ధిదారులకు అండగా నిలుస్తోంది. ఈ ప్రక్రియ మంగళవారం ప్రారంభమైంది. గత ప్రభుత్వ హయాంలో పింఛన్ నగదు పొందాలంటే లబ్ధిదారులు నానా పాట్లు పడాల్సి వచ్చేది. రోజుల తరబడి తిరగాల్సిన పరిస్థితి ఉండేది. అయితే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పడ్డాక లబ్ధిదారుల ఇళ్లకు వలంటీర్లు నేరుగా వెళ్లి నగదును అందజేస్తున్నారు. దీంతో వృద్ధులు, దివ్యాంగులు ఎంతో ఆనందంగా ఉన్నారు.

\- నెల్లూరు రూరల్ / నెల్లూరు (బారకాసు)



కందమూరు దళితవాడలో శేషయ్యకు వృద్ధాప్య పింఛన్‌ను అందజేస్తున్న వలంటీర్ అనూష



కందమూరు దళితవాడలో వలంటీర్ శిరీష చేతుల మీదుగా దివ్యాంగ పింఛన్‌ను అందుకుంటున్న భాగ్యమ్మ



రిహానాకు వృద్ధాప్య పింఛన్‌ను అందజేస్తున్న వలంటీర్ లక్ష్మి

ఉత్సాహంగా పేపర్ క్రాఫ్ట్ పోటీలు

నెల్లూరు(బృందావనం): కాగిత దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన పేపర్ క్రాఫ్ట్ పోటీలకు విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా గాంధీబొమ్మ సమీపంలోని వెంకట్రామా బుక్ షాపీలో విలేకరులతో నిర్వాహకుడు శ్రీపతి శ్రీనివాసరావు మాట్లాడారు. కాగిత ప్రాధాన్యాన్ని వివరిస్తూ కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ, పేపర్ మర్చంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్, శ్రీశ్రీ ఏజెన్సీస్, ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించామని వివరించారు. వివిధ పాఠశాలల నుంచి 500 మందికిపైగా విద్యార్థులు హాజరు కాగా.. ఉత్తమ ప్రతిభ చూపిన 20 మందికి బహుమతులను త్వరలో అందజేయనున్నామని వివరించారు.

కేన్సర్‌పై వాకర్స్‌కు అవగాహన



నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): లంగ్ కేన్సర్‌పై అవగాహన సదస్సును నగరంలోని ఏసీ సుబ్బారెడ్డి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఫ్రెండ్స్ వాకర్స్ ఆధ్వర్యంలో.. మెడికవర్ హాస్పిటల్ సౌజన్యంతో మంగళవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన నుడా చైర్మన్ ముక్కాల ద్వారకానాథ్ మాట్లాడారు. కేన్సర్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. మెడికవర్ హాస్పిటల్ వైద్యులు రంగరామన్, ప్రియ, సుస్మితారెడ్డి, ఫ్రెండ్స్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు తలపనేని హరిబాబు, బిరదవోలు రామ్మోహన్‌రెడ్డి, కోశాధికారి నసీర్ అహ్మద్, నలుబోలు బలరామయ్యనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

In the Court of the 1st Addl. Senior Civil Judge, Nellore.

O.S.No: 96/2022

Valluru Ravi Prasad - Plaintiff
Vs
Konduru Nageswari - Defendant

NOTICE TO DEFENDANT

Konduru Nageswari, W/o Late Venkateswarlu, R/o D.No.27-3-783, Chunduri Leelavathamma Nagar, Main Road, NTR Nagar, Nellore city.

పై నెంబరు కేసులో వాది మీ మీద పై వారి కోర్టులో ప్రామిసరీ నోటు బాకీ రాబట్టుటకునుటకు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం తేది5-9-2023న వాయిదా ఉన్నది. ఆ రోజు ఉదయం 10.30 గంటలకు మీరు స్వయంగా గాని, వకీలు ద్వారా గాని హాజరై మీ అక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

C.వెంకటేశ్వర్లురెడ్డి B.Sc., B.L., MCJ
వాది తరపు న్యాయవాది, నెల్లూరు

జనరల్ నోటీసు

నా క్లయింట్ అయిన **శ్రీ పోతుగుంట శ్రీధర్ నాయుడు** తండ్రి వెంకటరమణయ్య నాయుడు, న్యూ మిలిటరీ కాలనీ, వేదాయపాళెం, నెల్లూరు సిటీ అను వారు ఇచ్చిన అనుమతి మేరకు యిందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా:- నా క్లయింట్ ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని **1.పోలుదాసు విజయకుమార్, 2.పోలుదాసు మునిప్రసాద్** మరియు **3.పోలుదాసు కిషోర్‌కుమార్ Sons of** లేట్ మునెయ్య, వేదాయపాళెం, నెల్లూరు సిటీ అను వారల వద్ద నుండి కొనుగోలు చేయుటకు నిర్ణయించుకొనినారు. సదరు వారలకు ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తి వారి తల్లిగారైన **పోలుదాసు మహాలక్ష్మీ అలియాస్ మహాలక్ష్మమ్మ** గారి వద్ద నుండి **రిజిష్టర్డు సెటిల్‌మెంటు పత్రములు తేది 15-02-2014 డాక్యుమెంట్ నెం.1279/2014, తేదీ 24-08-2009 డాక్యుమెంటు నెం. 7001, 7002/2009 మరియు తేదీ 24-08-2009 డాక్యుమెంటు నెం.7000/2009** ద్వారా చెందినదని, సదరు **మహాలక్ష్మీ** గారికి క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తి ఆమె తండ్రి గారైన **గుద్దేటి రామయ్య** గారి వద్ద నుండి **రిజిష్టర్డు సెటిల్‌మెంట్ పత్రం తేది.31-03-1983 డాక్యుమెంటు నెం.1521/1983** ద్వారా చెందినదని, సదరు అసలు **రిజిష్టర్డు సెటిల్‌మెంటు పత్రం తేది 31-03-1983 డాక్యుమెంటు నెం.1521/1983** సదరు **పోలుదాసు విజయకుమార్** గారి వద్ద పోయినదని మరియు ఆయన సదరు విషయమై నెల్లూరు 5వ పట్టణ పోలీసు స్టేషన్ వారికి **తేది 29-09-2017** దిన రిపోర్టు ఇచ్చి, సదరు స్టేషన్ వారి వద్ద నుండి **తే 05-10-2017** దిన **nottraceable Certificate** పొందియున్నారని చెప్పుచున్నారు. మరియు క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిపై ఎటువంటి పరాధీనములు, తనఖాలు, లీజులు, అగ్రిమెంట్లు, అమ్మకాలు, క్లయిమ్స్, కోర్టు వ్యవహారములు లేవని చెప్పుచున్నారు. కావున క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిపై ఎవ్వరికైనా ఎటువంటి అక్షేపణలు ఉన్న ఈ పత్రికా ప్రకటన వెలువడిన తేది నుండి 10 రోజుల లోపల ఈ క్రింది అడ్రస్సుకు లిఖితపూర్వకముగా సరియగు ఆధారములతో తెలుపుకోవలసినది. తదుపరి వచ్చు అక్షేపణలు నా క్లయింటు అంగీకరించరు.

ఆస్తి షెడ్యూలు

నెల్లూరు రిజి॥ డిస్ట్రిక్ట్, నెల్లూరు సబ్ రిజిస్ట్రారులో చేరిన నెల్లూరు మునిసిపాలిటీలో చేరిన నెల్లూరు బిట్-1 గ్రామంలోని కోరుమెట్ట సర్వే నెం.**1940**రు య**25-56**ట్లు లేఅవుట్ అప్రూవ్ కాబడిన ప్లాన్ దాఖలా ప్లాట్లలో నెం.**41**రు ప్లాటు **60 అంకణములు** స్థలం, సదరు స్థలములో ప్రస్తుతం : నెల్లూరు నగరం, (సింహపురి సెంటర్) వేదాయపాళెం, గాంధీనగర్ అను ప్రదేశములోని మునిసిపల్ వార్డు నెం.26-2రు, డోరు నెం.3345/1రు, క్రొత్త డోరు నెం.1711రు, అసిస్‌మెంట్ నెం.1031047207 రుగా నిర్మించియున్న ఆర్.సి.సి. మిద్దె ఇల్లు వగైరాలకు హద్దులు:- **తూర్పు :** పోతుగుంట శ్రీధర్‌నాయుడు గారి నెం.42రు ప్లాటు, యిందులోని ఆస్తి, **దక్షిణం :** రోడ్డు, **పడమర :** నెం.40రు ప్లాటు, **ఉత్తరం :** కొండూరు తిరిపాలురాజు గారి నెం.30రు ప్లాటు.

పెనుబాక గంగాధర రెడ్డి, B.Com., B.L.,
అడ్వకేట్, రమేష్‌రెడ్డినగర్, నెల్లూరు-3, సెల్: 98493 49333